క్లుప్తంగా

వ్యాధులపై అప్రమత్తం

జి.సిగడాం: తుఫాన్ కారణంగా గ్రామాల్లో రోగాలు ప్రబలకుండా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని బాతువ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జి.అనూష, ప్రతిష్ట శర్మ అన్నారు. ఆదివారం ఆస్పత్రి వద్ద మాట్లాడుతూ గత రెండు రోజు నుంచి కురిస్తున్న భారీ వర్షాల కారణంగా పల్లెలలో నీరు నిల్వ ఉంటే డెంగీ, మలేరియా జ్వరాలతోపాటు అతిసార వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వం నియమించిన ఏఎస్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

సేంద్రియ సాగుతో సంపూర్ణ ఆరోగ్యం


నర్సరీని పరిశీలిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి అమ్మన్నాయుడు

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగుచేసే వ్యవసాయానికి రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధి కింజరాపు అమ్మన్నాయుడు అన్నారు. చిలకపాలెం పంచాయతీ మునిపేటలో ఏర్పాటు చేసిన శ్రీసత్యదేశీ కూర గాయల మొక్కల నర్సరీని ఆదివారం ప్రారంభించారు. ప్రాంతీయంగా దొరుకుతున్న విత్తనాతో నర్సరీలు నిర్వహించాలన్నారు. రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించాలన్నారు. వర్మీ కంపోస్టు, జీవామృతం, కషాయాలు వినియోగం వంటి వాటికి ప్రాధాన్యతను వివరించారు. ప్రకృత వ్యవసాయ శిక్షకులు పూడి రవి, నర్సరీ యజమాని రుద్రరాజు పాల్గొన్నారు.

చెరువులో మునిగి గేదె మృతి


మృతి చెందిన గేదెను పరిశీలిస్తున్న ఏడీ దుర్గారావు

రణస్థలం: మండల కేంద్రంలోని జే.ఆర్.పురంలో గంగి నాగమణికి చెందిన గేదె ప్రమాదవశాత్తు జారీపడి మృతి చెందింది. ఈ ఘటన ఆదివారం జరిగింది. అల్పపీడనం కారణంగా కురిసిన వర్షానికి చిన్నచెరువు గట్టు మెత్తగా ఉండటంతో జారీ పడిపోయింది. గేదె కాళ్లకు తాడుతో జోడీ కట్టి ఉండటం వల్ల ఈత కొట్టలేక చనిపోయింది. ప్రమాద స్థలాన్ని రణస్థలం పశు సంవర్ధకశాఖ ఏడీ బి.దుర్గారావు పరిశీలించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామన్నారు. రణస్థలం, పైడిభీమవరం పశు వైద్యులు చంద్రశేఖర్, గాయిత్రి, లావణ్య, అసిస్టెంట్ జె.సాయి, జే.ఆర్.పురం వీఆర్వో దేవి పరిశీలించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


గార: తూలుగు కోమటి చెరువు వద్ద పరిశీలిస్తున్న అధికారులు

గార: వాయుగుండం ప్రభావంతో అత్యధికంగా వర్షాలు కురుస్తాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎస్.రమణారావు, ఎంపీడీవో సంజీవ రమణయ్య అన్నారు. అన్ని సచివాలయాలు వద్ద వీఆర్వోలు, సిబ్బందిని అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. సోమవారం వర్షాలు అధికంగా కురిసే అవకాశముందని, పాడైన ఇళ్లలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు సూచనలు చేశారు. మత్స్యకారులెవ్వరూ వేటకు వెళ్లవద్దని దండోరా వేయించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలకు అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని ఎస్సై కృష్ణప్రసాద్ సూచించారు.

రాకపోకలు బంద్

తూలుగు నుంచి జాఫ్రాబాద్, వత్సవలస వెళ్లే దారిలో కోమటి చెరువు నుంచి నీరు దిగువకు ఎక్కువగా ప్రవహిస్తుంది. స్థానికుల సమాచారంతో అధికారులు పరిశీలించి వాహనాల రాకపోకలు నిలిపేశారు. తహశీల్దార్ రమణారావు, ఎస్సై కె.కృష్ణప్రసాద్, ఆర్అండ్‌బీ ఏఈఈ హరనాథ్, సర్పంచ్ కొయ్యాన నాగభషణం ఉన్నారు.

ఘనంగా అక్షరాస్యత దినోత్సవం


గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నగరంలోని హయాతీనగరంలోని ఎంజేపీబీసీడబ్ల్యూ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆదివారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు జరిగాయి. చదువు మనిషిలో చీకటిని ప్రారద్రోలి జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని పెంపొందిస్తుందని ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

జలవలయం

వరుణుడు ఆగ్రహించాడు. కుంభవృష్టిని కురిపించాడు. దీంతో పల్లెలు, పట్టణాలు జలమయమయ్యాయి. వాయుగుండం ప్రభావంతో శనివారం సాయంత్రం నుంచి ఏకధాటిగా వర్షం కురిసింది.
ఆదివారం రోజంతా పడిన వర్షంతో లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. శ్రీకాకుళం, గార, ఎచ్చెర్ల, రణస్థలం, లావేరు, జి.సిగడాం మండలాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. శ్రీకాకుళం నగరంలోని అనేక వీధులు నీట మునిగాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ చెరువును తలపించింది. రోజంతా కురిసిన వర్షంతో జనజీవనం స్తంభించింది. శ్రీకాకుళంలోని రాజీవ్‌నగర్ కాలనీ వద్ద మిర్తిబట్టి ఉధృతంగా ప్రవహించడంతో స్థానికులు ఆందోళన చెందారు. అధికారులు నగరంలో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం నగరంలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు 90.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వగా.. ఆదివారం ఉదయం ఎనిమిది నుంచి సాయింత్రం ఆరు గంటల వరకు 33.4 మిల్లీమీటర్ల వర్షం పడినట్టు అధికారులు వెల్లడించారు.


శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: గోవింద్‌నగర్‌కాలనీ రోడ్డుపైకి నీరు చేరిన దృశ్యం


అరసవల్లి: రాజీవ్‌నగర్ కాలనీ వద్ద మిర్తిబట్టిలో వరద నీరు ప్రవహిస్తున్న దృశ్యం


శ్రీకాకుళం కల్చరల్: హయాతీనగరం వీధిలో రోడ్డుపై నిలిచిన నీరు


ఎచ్చెర్ల క్యాంపస్: బడివానిపేట వద్ద సముద్రంలో అలల ఉధృతి


ఎచ్చెర్ల క్యాంపస్: బుడగుట్లపాలెంలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న పడవలు


ఎచ్చెర్ల క్యాంపస్: డి.మత్స్యలేశం తీరంలో బోట్లు


ఎచ్చెర్ల క్యాంపస్: పొన్నాడలో నాగావళి నదీ ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు


జి.సిగడాం: గెడ్డకంచరాం గ్రామంలోకి చేరిన వరదనీరు


ఎచ్చెర్ల: లావేరు మండలం అదపాకలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు, అధికారులు


జి.సిగడాం: వేపకర్ర చెరువు నిండటంతో ఎస్పీఆర్‌పురంలోకి చేరిన వరద నీరు


జి.సిగడాం: సిగడాం కుమ్మరి వీధిలో కూలిన నాగవరపు సన్యాసిరావు పెంకుటిల్లు


జి.సిగడాం: ఆనందపురంలో నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారి


జి.సిగడాం: టీడీవలస సమీపంలోని సారధి గెడ్డ పైనుంచి ప్రవహిస్తున్న వరదనీరు


రణస్థలం: బుచ్చవానిగెడ్డలో వరద ఉధృతిని చూపుతున్న గ్రామస్తులు


రణస్థలం: కొల్లిభీమవరంలో వీధిలోకి చేరిన వరద నీరు


రణస్థలం:తాళ్లవలస, వేణుగోపాలపురం గ్రామాల మధ్య రోడ్డుపై నుంచి ప్రహహిస్తున్న వరదనీరు


చెరువుని తలపిస్తున్న శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్


సరస్వతీమహాల్ రోడ్డు వద్ద బాకర్‌సాహెబ్‌పేట రామమందిరం రోడ్డు నీట మునిగిన దృశ్యం


మోకాలి లోతు నీటిలో బైక్‌పై వస్తున్న దృశ్యం


ఇల్లీసుపురం రోడ్డులో వర్షపు నీరు

సంపూర్ణ అక్షరాస్యతతోనే ప్రగతి

ఎచ్చెర్ల క్యాంపస్: సంపూర్ణ అక్షరాస్యతతోనే గ్రామాలు ప్రగతి సాధిస్తాయని జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ప్రసాదరావు అన్నారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ఆదివారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విద్యా సంస్థలు విస్తరించాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందుతుందన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండాలన్నారు. గ్రామాల్లో ఇంకా డ్రాపౌట్స్ కనిపిస్తున్నాయని తెలిపారు. ఒక్క డ్రాపౌట్ లేకుండా ఉండాలంటే తల్లిదండ్రుల్లో చైతన్య తీసుకురావాలని వివరించారు. వయోజనుందరికీ చదవటం, రాయటం రావాలన్నారు. గ్రామంలో యూనిట్ వయోజన విద్యా కార్యక్రమాలు అమలు జరగాలన్నారు. పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వయోజన విద్య ఉపసంచాలకులు ముద్దాడ వెంకటరమణ, ఎన్‌వైకే కోఆర్డినేటర్ వెంకట ఉజ్వల్, జిల్లా టూరిజం అధికారి ఎస్.నారాయణరావు, మండల పరిషత్ ఏఓ పీవీఎస్ రామ్మోహన్, ఎంఈఓ రాజ్‌కిశోర్, సర్పంచ్ నేతింటి యమున, కేజీబీవీ ఎస్ఓ సూర్యకళ పాల్గొన్నారు.


సరస్వతీదేవి విగ్రహానికి పూజలు చేస్తున్న అధికారులు

రూ.1.64 లక్షల పలికిన గణపతి లడ్డూ


మహాలడ్డూతో కౌశిక్ మిత్ర బృందం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతి ఆలయం మహాలడ్డూ వేలం శనివారం రాత్రి జరిగింది. రూ. 1.64 లక్షలకు కౌశిక్, తరుణ్, యతిన్, ధ్యాన్, మిత్ర బృందం దక్కించుకున్నట్లు ఆలయ నిర్వాహకులు ఇప్పిలి హరి తెలిపారు.

ముంపు ప్రాంతాల పరిశీలన


శ్రీకాకుళం రూరల్: పొన్నాం వంశధార తీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రంగయ్య తదితరులు


శ్రీకాకుళం రూరల్: తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంలో సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం తహసీల్దార్ ఎం.గణపతిరావు సూచించారు. పొన్నాంతో పాటు పరిసర ప్రాంతాలను శ్రీకాకుళం ఆర్డీవో రంగయ్య, జెడ్పీ ప్రత్యేకాధికారి డి.వెంకట్రావులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిచే ప్రజలను అప్రమత్తం చేసినట్టు పేర్కొన్నారు. పెదపాడు పరిసర ప్రాంతంలోని జాతీయ రహదారిపై వర్షం నీరు నిలిచిపోవడంతో అడ్డంకులను తొలగించి బయటకు పంపిం చామన్నారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

శ్రీకాకుళమ కల్చరల్: స్థానిక బాపూజీ కళామందిర్‌లో రంగస్థళల కళాకారుల 299వ నెలవారి సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా భక్తి సంగీత విభావరి శనివారం జరిగింది. ఈ సందర్భంగా నరసన్నపేటకు చెందిన సప్తగిరి భక్తి సంగీత విభావరిచే చక్కనైన భక్తిగీతాలాపనలు జరిగాయి.

జై..జై..గణేశా..

గణపతి నవరాత్రి ఉత్సవాలు శనివారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. ఊరూరా లంబోదరుడు వివిధ ఆకృతుల్లో కొలుదీరాడు. ఉత్సవ కమిటీలు మండపాలను పోటాపోటీగా ఏర్పాటు చేసి పెద్దపెద్ద విగ్రహాలను ఉత్సాహభరిత వాతావరణంలో ప్రతిష్ఠించారు. పర్యావరణ ప్రేమికులు మట్టి విగ్రహాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. విద్యుత్ దీపాలతో మండపాలు కళకళలాడుతున్నాయి. ఆలయాల్లో సైతం గణపతి పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఇళ్లల్లో కూడా పార్వతీ తనయుడి పూజలను భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. ప్రజాప్రతినిధులు గణనాథులను సందర్శించి పూజలు చేశారు. అయితే ఉత్సవ సందడిపై వరుణుడు నీళ్లుచల్లాడు. శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలతో సాంస్కృతిక కార్యక్రమాలకు అంతరాయం కలిగింది.

–సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం అర్బన్: గూనపాలెంలో కొలువైన బొజ్జ గణపతి


శ్రీకాకుళం కల్చరల్:మంగువారితోటలో వీరాంజనేయ యూత్ ఆధ్వర్యంలో..


ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో గణనాథుని విగ్రహం ఊరేగింపు


శ్రీకాకుళం రూరల్: బైరి సింగుపురంలో పూజలందుకుంటున్న గణనాథుడు


జి సిగడాం: పెంటలో గ్రామంలోని వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు


రణస్థలం: వెంకటేశ్వర కాలనీలో గణనాథుడు


అరసవల్లి: వెలమవీధి వీరాంజనేయ వినాయకున్ని దర్శించుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్నాయుడు, ప్రక్కనే ఎమ్మెల్యే శంకర్


గార: అంపోలు దిగువ వీధిలో పూజలందుకుంటున్న 38 కేజీల చాక్లెట్ గణేషుడు


శ్రీకాకుళం కల్చరల్: చిన్న బజారు వద్ద ఏర్పాటు చేసిన 18 అడుగుల వినాయకుడు


శ్రీకాకుళం కల్చరల్: అక్షర్ హాసిని ఆర్కెడ్ అపార్టుమెంట్‌లో వినాయకుడికి పూజలు


ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేటలోని దేవీ ఆశ్రమంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం